చర్లపల్లి నుంచి బోరబండ, సికింద్రాబాద్‌కు ఆర్టీసీ అదనపు బస్సులు

బోడుప్పల్, డిసెంబర్ 27 : చర్లపల్లి నుంచి బోరబండ, సికింద్రాబాద్‌కు అదనపు బస్సులు ప్రారంభించినట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో ఆమె మాట్లాడుతూ.. చర్లపల్లి నుంచి ఉప్పల్, రామంతాపూర్, పంజాగుట్ట మీదుగా బోరబండకు ఉదయం 8.35 గంటల నుంచి సాయంత్రం 7.35 గంటల వరకు ప్రతి 40 నిమిషాలకు బస్సు సౌకర్యం కల్పించామన్నారు. అదేవిధంగా మల్లాపూర్, హబ్సిగూడ, మెట్టుగూడ మీదుగా ఉదయం 4.20 గంటల నుంచి రాత్రి 10గంటల వరకు ప్రతి 8 నిమిషాలకు బస్సు ఉంటుందని చెప్పారు. ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు అదనపు ట్రిప్పులను పెంచినట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో జ్ఞాన యజ్ఞ మహోత్సవాలు

మన్సూరాబాద్, డిసెంబర్ 27: వైదిక విజ్ఞాన ట్రస్ట్ ఆధ్వర్యంలో నాగోల్ డివిజన్ పరిధి జనప్రియ ఎన్‌క్లేవ్ పార్కులో రుగ్వేద, యజుర్వేద, సామవేద హవన సహిత గజేంద్రమోక్ష ప్రవచన పాంచాహ్నిక జ్ఞాన యజ్ఞ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నాల్గో రోజు శుక్రవారం చతుర్వేద సభ, వేద స్వస్తి, వేదాశీర్వచనము, పండిత సన్మానం తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

కీసర, డిసెంబర్ 27 : మండలంలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతున్నది. దమ్మాయిగూడ, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని కీసర, భోగారం, చీర్యాల్, తిమ్మాయిపల్లి, గోధుమకుంట, రాంపల్లిదాయర, యాద్గార్‌పల్లి, అంకిరెడ్డిపల్లి, కరీంగూడ, నర్సంపల్లి తదితర గ్రామాల్లో మున్సిపల్ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసిన వారిని కలిసి ఇల్లు, ఇల్లు నిర్మించుకోవడానికి ఉన్న ఖాళీ స్థలంలో మహిళల ఫొటోను తీసి ఆప్‌లోడ్ చేస్తున్నారు.

పారా ఒలింపిక్స్‌లో కాంస్య పతక సాధనకు

సహకరించిన అందరికీ కృతజ్ఞతలు

● తెలంగాణ అథ్లెట్ జివాంజీ దీప్తి

పుల్లెల గోపీచంద్ అకాడమీలో కోచ్‌లు, సిబ్బందితో అథ్లెట్ జీవాంజీ దీప్తి

నేరేడ్‌మెట్, డిసెంబర్ 27 : పారా ఒలింపిక్స్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి కాంస్య పతకం సాధించడానికి సహకరించిన అందరికీ తెలంగాణ అథ్లెట్ జీవాంజీ దీప్తి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం గచ్చిబౌలిలోని సాయిగోపిచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో దీప్తి జీవాంజి మాట్లాడారు. పుల్లెల గోపిచంద్ అకాడమీలో శిక్షణ అందిస్తున్న అసిస్టెంట్ కోచ్, ఫిజియో, మసాజ్, క్యాటరింగ్, అకాడమీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భారత్ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపిచంద్ మాట్లాడుతూ దీప్తి మరిన్ని విజయాలు సాధించేందుకు ప్రోత్సహిస్తామన్నారు. జూనియర్ అథ్లెటిక్స్ చీఫ్ కోచ్ నాగపురి రమేశ్, మేడ్చల్ మల్కాజిగిరి బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలు ప్రారంభం

శామీర్‌పేట, డిసెంబర్ 27 : 2028 ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులు ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాల ఓఎస్‌డీ సుధాకర్ అన్నారు. రాష్ట్ర క్రీడా పాఠశాల(టీఎస్ఎస్ఎస్)లో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో సీఎం కప్-2024 రాష్ట్ర స్థాయి పోటీలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒలింపిక్స్ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగాన్ని, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. జనవరి 2వ తేది వరకు జరిగే పోటీల్లో 33 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో టీఎస్ఎస్ఎస్ స్పోర్ట్స్ అఫీసర్ రనత్‌బోస్, ప్రిన్సిపాల్ ప్రకాశ్, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సు

అంబర్‌పేట, డిసెంబర్ 27 : స్కిల్ ఇండియా ప్రోగ్రాం కింద రంజిత్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు(పీడబ్ల్యూడీ ప్రత్యేక యువత)కు జాబ్‌ప్లేస్‌మెంట్‌తో కూడిన ఉచిత స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సును అందిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ రంజిత్‌కౌర్ తెలిపారు. రీటేల్(కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్), ఐటీ-ఐటీఈఎస్, బీపీఓ-వాయిస్ అండ్ నాన్ వాయిస్ డొమైన్ కోర్సులు, నాన్ డొమెన్, ఎం.ఎస్.ఆఫీస్, టైపింగ్ అండ్ సాఫ్ట్ స్కిల్స్‌లో రెండు నెలల కాలవ్యవధితో కూడిన శిక్షణ ఉంటుందన్నారు. ఇంటర్ ఉత్తీర్ణులై, 18 నుండి 35 సంవత్సరాలలోపు వయస్సు గలవారు అర్హులని చెప్పారు. ఫొటో, ఆధార్‌కార్డు, ఇంటర్ మెమో, వైకల్యం ధ్రువీకరణ పత్రం(కనీసం 40 శాతం వైకల్యం ఉండాలి) అందజేయాలని పేర్కొన్నారు. జనవరి 3వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభమవుతుందని వెల్లడించారు.

చైన్ స్నాచర్ అరెస్టు

మల్కాజిగిరి, డిసెంబర్ 27: చైన్ స్నాచర్‌ను మల్కాజిగిరి పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, డీఐ శ్రీశైలం కథనం ప్రకారం.. హర్యానాకు చెందిన సలీమ్, అస్తూప్ సుల్తాన్, షాహిద్ ముగ్గురూ స్నేహితులు. ఈనెల 6న ఉదయం వారు ప్రశాంత్‌నగర్ రైల్వే క్వార్టర్స్ వద్ద వాకింగ్ చేస్తున్న మహిళ మెడలోని బంగారు గొలుసును లాక్కుని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని శుక్రవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న సలీమ్‌ను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించారు. చైన్ స్నాచింగ్ చేసినట్లు ఒప్పుకున్నాడు. అతడి వద్ద సగం బంగారు గొలుసుతోపాటు పల్సర్ బైక్, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. చైన్ స్నాచర్స్ పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న వినాయకనగర్ వాసులు

నేరేడ్‌మెట్, డిసెంబర్ 27 : వినాయకనగర్‌లో సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు బోయనపల్లిలోని కార్యాలయంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. వీధి నంబర్ 23లో భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టాలని, వీధిలైట్లు మరమ్మతులు చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే తగిన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

కార్యక్రమంలో మల్కాజిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి బద్దం పరశురాంరెడ్డి, డివిజన్ కార్యదర్శి బాలకృష్ణగుప్తా, సీనియర్ నాయకులు ఫరీద్, రమేశ్, రాజశేఖర్‌రెడ్డి, బాలనరసింహా, శ్రీకాంత్‌గౌడ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ పట్టాభిషేకం పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రచయితలు, ఆలయ కమిటీ సభ్యులు

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 27 : దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రజాసాయిగార్డెన్‌లోని త్రిమూర్తాత్మక రామాలయంలో ఆలయ ప్రాముఖ్యతను తెలుపుతూ రాసిన 'తలచిన రామునే తలచెద నేను' అనే పట్టాభిషేక పుస్తకాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. అదేవిధంగా సినీ దర్శకుడు బాపు ప్రియశిష్యుడు కడలి సురేశ్ చిత్రికరించిన శ్రీ రామపట్టాభిషేక సంపూర్ణ ప్రత్యేక దృశ్యాన్ని సైతం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పుస్తక రచయితలు ముళ్లపూడి శ్రీదేవి, బ్నిం, సినీ దర్శకులు వర ముళ్లపూడి, ముళ్లపూడి ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు సదానందం, మాధవరెడ్డి, రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను రూ.20 వేలకు పెంచాలి

కాచిగూడ, డిసెంబర్ 27: మారుతున్న కాలానికి అనుగుణం గా ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను రూ.20 వేల కు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. శుక్రవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణతో కలిసి గుజ్జ సత్యం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల రూ. 4,500 కోట్ల ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, స్కాలర్‌షిప్‌లను రూ.20 వేలకు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. రాష్ట్రంలో 16 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, మైనార్టీ విద్యార్థులకు కొన్నేండ్లుగా ఫీజులు చెల్లించడంలేదని అన్నారు. రాష్ట్రంలో 16 లక్ష ల మంది ఫీజులు కట్టలేక, విద్యకు దూరమవుతున్నారని అన్నారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుంటే జనవరి 3న చలో కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

ఘనంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవాలు

● పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



రామంతాపూర్ : సావర్కర్‌నగర్‌లో అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

మల్లాపూర్, డిసెంబర్ 27 : కాప్రా డివిజన్ సాయిబాబానగర్‌లోని శ్రీ హరిహరిపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ షష్టమ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ రేగళ్ల సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అయ్యప్ప మాలధారులు అధిక సంఖ్యలో విచ్చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి హరినాథ్‌రెడ్డి, కోశాధికారి శేఖరాచారి, జాయింట్ కోశాధికారి ప్రసాద్, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు అంజయ్య, జి. శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నాచారం సావర్కర్‌నగర్‌లో...

రామంతాపూర్ : నాచారం సావర్కర్‌నగర్‌లో అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం శుక్రవారం కన్నుల పండువగా జరిగింది. ఉదయం స్వామి వారికి అభిషేకం, అర్చన తదితర పూజలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఏటా స్వామి వారి వార్షికోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు సాయిజెనేశేఖర్,ఆలయ కమిటీ ప్రతినిధులు, అయ్యప్ప మాలధారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మల్లాపూర్ : అయ్యప్ప పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

జేబీ రాజుకు 'జనబాంధవ' పురస్కారం

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ శ్రుతిలయ ఫౌండేషన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీస్ ఆర్గనైజేషన్ అభినందనలతో అంబేద్కర్ వాది డాక్టర్ జేబీ రాజు అమృతోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి జే గీతారెడ్డి, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పలువురు దళిత నేతలు విచ్చేసి జనబాంధవ పురస్కారంతో జేబీ రాజు దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా గీతారెడ్డి మాట్లాడుతూ.. దళితుల అభ్యున్నతి కోసం జేబీ రాజు పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. సభకు ముందు శ్రుతిలయ ఆర్ట్స్ ప్రధాన కార్యదర్శి నవరస గాయని ఆమని బృందంచే సినీసుస్వరాల కార్యక్రమాన్ని నిర్వహించారు. – రవీంద్రభారతి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఈసీఐఎల్ చౌరస్తాలో బ్యానర్లు ఏర్పాటు చేసిన శానిటేషన్ అధికారులు, సిబ్బంది

మల్లాపూర్, డిసెంబర్ 27 : కాప్రా సర్కిల్ పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయవద్దని డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం శానిటేషన్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. రోడ్లపై చెత్త వేస్తే వెయ్యి రూపాయల జరిమానా విధించనున్నట్లు పలు ప్రధాన కూడళ్లలో బ్యానర్లు ఏర్పాటు చేశారు. చెత్తను మున్సిపల్ స్వచ్ఛ ఆటో వారికి ఇచ్చి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్, జవాన్ రామకృష్ణ, ఎస్ఎఫ్ఏ శివకృష్ణ, కే. లక్ష్మి, శిరీష, ఇన్‌చార్జి ఎస్ఎఫ్ఏ అంజలి, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి కాలనీలో విద్యుత్ దీపాల ఏర్పాటుకు చర్యలు

ఘట్‌కేసర్ ప్రధాన రహదారిపై వీధి లైట్లను ఏర్పాటు చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీజంగయ్య యాదవ్

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 27 : మున్సిపాలిటీ పరిధిలోని కాలనీలతో పాటు ప్రధాన రహదారిపై విద్యుత్ దీపాల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీజంగయ్య యాదవ్ తెలిపారు. వివిధ కాలనీలతో పాటు జాతీయ రహదారిపై కొన్ని చోట్ల విద్యుత్ దీపాలు వెలుగకపోవడంతో శుక్రవారం మరమ్మతులు చేశారు. మరి కొన్నిచోట్ల కొత్త లైట్లు ఏర్పాటు చేశారు. దీంతో అయా కాలనీల వాసులు చైర్‌పర్సన్ సేవలను ప్రశంసించారు. కౌన్సిలర్ కడపాల్ల మల్లేశ్, నాయకులు ఎండీ సిరాజ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల ఉద్యమాలతోనే పేదలకు విముక్తి

ఎదులాబాద్‌లో సీపీఐ జెండాను ఆవిష్కరిస్తున్న మండల కార్యదర్శి ఈశ్వర్, నాయకులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 27 : పెత్తదారి వ్యవస్థలో కమ్యూనిస్టుల ఉద్యమాలతోనే పేదలకు విముక్తి కలిగిందని సీపీఐ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్ అన్నారు. సీపీఐ ఆవిర్భావ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఎదులాబాద్‌లో పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తెలంగాణఅమర వీరులకు నివాళులర్పించారు. ఈశ్వర్ మాట్లాడుతూ పేదల కోసం మరిన్ని పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. నాయకులు ఖాదిర్‌పాషా, సదాశివ, అన్వర్ పాషా, కిష్టయ్య, సరిత, ప్రమీల, రాంచందర్, రాములు, అయిలయ్య పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

అయ్యప్పపడి పూజాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ స్వాతీ కృష్ణగౌడ్, అయ్యప్ప స్వాములు

పీర్జాదిగూడ, డిసెంబర్ 26 : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పర్వతాపూర్‌లో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ బొడిగె స్వాతీ కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి పంచా మృతాభిషేకాలు, కలశపూజ, పుష్పాభిషేకం, మహాపడిపూజ నిర్వహించారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కార్పొరేటర్లు ప్రసన్నలక్ష్మీశ్రీధర్‌రెడ్డి, శారదా ఈశ్వర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, నాయకుడు అంజిరెడ్డి తదితరులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం, స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు.

మేడ్చల్‌లో మహిళ అదృశ్యం

అదృశ్యమైన బినితా దేవి

మేడ్చల్, డిసెంబర్ 27 : మేడ్చల్ పట్టణంలో మహిళ అదృశ్యమైంది. మేడ్చల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నేపాల్ దేశానికి చెందిన బినితాదేవి గత కొన్నేండ్లుగా మేడ్చల్ ఐడీఏ ప్రాంతంలోని బిస్కెట్ కంపెనీలో కార్మికురాలిగా పనిచేస్తున్నది. ఈ నెల 26న ఉదయం 7.30 గంటలకు కంపెనికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దాంతో ఆందోళన చెందిన అమె భర్త చంద్ర బహుదూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దరాప్తు జరుపుతున్నారు.

బీజేఆర్‌నగర్‌లో యువతి..

అదృశ్యమైన భానుప్రియ

జవహర్‌నగర్, డిసెంబర్ 27: పనికి వెళుతున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన యువతి అదృశ్యమైంది. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి బీజేఆర్‌నగర్‌లో జరిగింది. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ బీజేఆర్‌నగర్‌లో బులుసు కురుమూర్తి, పార్వతమ్మ దంపతులు కుమార్తె భానుప్రియతో కలిసి నివసిస్తున్నారు. భానుప్రియ(18) ఈనెల 26న పనికోసమని ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినప్పటికీ సమాచారం లభించలేదు. ఆందోళన చెందిన కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రోగులకు దుప్పట్లు పంపిణీ

మెహిదీపట్నం, డిసెంబర్ 27 : నాంపల్లి రెడ్‌హిల్స్ డివిజన్‌లో ఉన్న ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్‌లో రోగులకు నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్, ఎంఐఎం నాయకులు ముక్రం అలీ సిద్ధికీలు దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోగులతో ముచ్చటించారు. మెరుగైన వైద్యం అందించడానికి డాక్టర్లు కృషి చేయాలని సూచించారు.

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి

ఘట్‌కేసర్‌లో మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 27 : దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరని లోటని పలువురు నాయకులు పేర్కొన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా ఘట్‌కేసర్‌లోని అంబేద్కర్ చౌరస్తా, ఘనపూర్ గ్రామాల్లో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీజంగయ్య యాదవ్, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు యాదగిరి యాదవ్, రూప్ సింగ్ నాయక్, మమతామహేశ్‌గౌడ్, వెంకటేశ్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు కందుల కుమార్, అనిత, కౌన్సిలర్లు, నాయకులు ముత్యాలు యాదవ్, రాధాకృష్ణ ముదిరాజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కండ్లకోయ గ్రామంలో...

మేడ్చల్ రూరల్ : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని కండ్లకోయ గ్రామంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మృతికి పలువురు సంతాపం ప్రకటించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, నాయకులు సంతోష్, శశిధర్‌రెడ్డి, ప్రవీణ్, శ్రీనివాస్, సందీప్, శ్రీకాంత్‌రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కీసరలో..

కీసర : మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపంగా శుక్రవారం వివిధ పార్టీల మండల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కీసర ప్రధాన చౌరస్తాలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ గ్రామాల్లోనూ ఆయనకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు బెలిదే రమేశ్‌గుప్తా, తటాకం వెంకటశ్, విజయ్‌కుమార్‌రెడ్డి, సత్తిరెడ్డి, అన్వర్, జంగయ్యయాదవ్, అభిలాష్, నర్సింహ, మల్లేశ్‌యాదవ్, అరవింద్, కృష్ణ, దయానంద్‌గౌడ్,రమేశ్, శ్రీశైలం యాదవ్‌తోపాటు వివిధ పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లాపూర్ పరిధిలో..

మల్లాపూర్ : భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశ ప్రజలకు తీరని లోటని కార్పొరేటర్ స్వర్ణరాజ్ అన్నారు. ఓల్డ్ కాప్రా తాసీల్దార్ కార్యాలయం చౌరస్తాలో శుక్రవారం ఆయన మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్‌నాయక్, నాయకులు పాల్గొన్నారు.

మల్లాపూర్ : ఈసీఐఎల్‌లో మన్మోహన్‌సింగ్‌కు నివాళి అర్పిస్తున్న సీపీఐ నాయకులు

అదేవిధంగా ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో సీపీఐ కాప్రా సమితి ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వీఎస్ బోస్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

అదేవిధంగా మేడ్చల్ పట్టణం, పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ, మూడుచింతలపల్లిలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్ర పటాలకు వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

అంజయ్య సేవలు చిరస్మరణీయం

చిక్కడపల్లి : సంఘ సేవకుడు డాక్టర్ అంజయ్య సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్ సాయిబాబా మందిరం మేనేజింగ్ ట్రస్టీ చైర్మన్ మందలపు గాంధీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆలయం వద్ద దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఎం.అంజయ్య మూడో వర్ధంతి నిర్వహించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ రచనశ్రీ హాజరై అంజయ్య విగ్రహానికి నివాళులర్పించారు.

PUBLIC NOTICE

It is hereby informed to the General Public that my client Sri Madishetty Murali, S/o. Laxminarayana, R/o. Kareemabad, Warangal has entered into sale agreement to one Sri Chiranjeevi Sudam, S/o. Sri Yakaiah, Aged 35 years, Occu: Pvt. Employee, R/o. 1-83/2, Nagarjuna Colony, Ragannaguda, Abdullapurmet Mandal, Rangareddy District-501 510, pertaining to purchase Residential Independent RCC House No. 9-63/1/5/NP withplinth area 792 Sft. Unit-D, on Plot bearing No. 5 North East part, in Survey No. 144, admeasuring 153.33.00 Sq.Yards, constructed of RCC Roof, situated at Laxma Reddy Nagar, Bodupaal Village, under Boduppal Muncipal Corporation, Medipally Mandal, Medchal-Malkangiri District and its bounded as NORTH: Plot No. 6, SOUTH: Plot No. 4 Northeast part & 5 South East part, EAST: Road 30" Wide Road, WEST: PLOT 5 West part, and paid substantial amount to Sri Chiranjeevi Sudam.

In this regard, if any person/persons/financial institutions/Bankers/Public or Private organizations having any right, title or claim over the above mentioned property, please contact the undersigned along with relevant original documents within (07) days from the date of publication of this Public notice. Otherwise, my clients will go for further transaction i.e., execution of sale deed in her favor or her nominee(s), and thereafter no claims or objections will be entertained and the same will be treated as null and void. Hence, this public notice.

Sd/- M.G. PRAKASH, Advocate
Hyderabad-040, **Cell: 9573108899.**

PUBLIC NOTICE

It is hereby informed to all the general public that my client **Smt. KURAPATI SRILATHA,** W/o. Kurapati Rama Krishna intend to purchase the Semi-Finished House on Plot No. 14 Southern Part, having plinth area 550 Sft. in Ground Floor and 550 Sft. in First Floor, admeasuring 103.88 Sq.yds. or 86.84 Sq.mts. out of 220 Sq.yds. in Sy.No. 140, situated at Boduppal Village and Municipal Corporation, Medipally Mandal, Medchal-Malkajgir District and bounded on North: Plot No. 14 Northern Part, South: Plot No. 13, East: Plot No. 31 and West: 20 Feet wide Road from its previous owner **Smt. Veena Suma,** W/o. R.Kranthi for consideration. In pursuance of such transaction my client had paid earnest money and part of sale consideration.

If any person or persons having any Claim or Right or Interest or whatsoever with regard to Schedule Property, they may put forth their objections with valid documentary evidence within Seven Days from the date of this publication, failing which my client will proceed with getting executed the Sale Deed either in her favour or her nominees.